Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 163 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

మంగళవారం, 3 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## ఈనెల 18, 19 తేదీల్లో విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, మిలాన్-2026



**అమరావతి, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో ఈనెల 18న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్), 19న మిలాన్-2026 జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో విశాఖపట్నం తూర్పు నావికాదళం చీఫ్ ఆఫ్ నావల్ కమాండ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్ (వివిఎస్ఎం), ఇతర నౌకాదళ అధికారులు సమావేశమై చర్చించారు. ఈ అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో దేశ విదేశాల నుంచి పెద్దఎత్తున నౌకలు, ఎయిర్ క్రాఫ్ట్‌లు పలువురు ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన సిఎస్‌కు వివరించారు. ముఖ్యంగా శ్రీలంక, ఇరాన్ తదితర 19 దేశాలకు చెందిన నౌకలు, సుమారు 4 వేల మంది వరకూ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అలాగే అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలకు చెందిన మూడు నౌకలు 150 మంది వరకూ ప్రతినిధులు పాల్గోనున్నారని చెప్పారు. అదే విధంగా మన దేశానికి సంబంధించి 90 నౌకలు, 45 ఎయిర్ క్రాఫ్ట్‌లు, సుమారు 600 మంది ప్రతినిధులు పాల్గోనున్నారని చెప్పారు. ఈనెల 18న విశాఖపట్నం సముద్ర తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ, 19న సిటీ పరేడ్ ఉంటాయన్నారు. ఈఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము, రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని, మిలాన్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు తదితర ప్రముఖులు హాజరవుతారని వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖలో జరిగే అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందించడం జరుగుతుందని తూర్పు నౌకాదళ అధికారులకు చెప్పారు. ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి, రక్షణ మంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి వంటి వివిఐపిలు హాజరు అవుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తగిన బందోబస్తు ఇతర ఏర్పాట్లను చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే:భారత రాష్ట్రపతి తన హయాంలో నౌకాదళ సామర్థ్యాన్ని ఒకసారి సమీక్షిస్తార దానినే ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ అంటారు. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే దేశ నౌకాదళం తోపాటు పొరుగు దేశాలకు చెందిన నౌకలు పాల్గొంటాయి. ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన నౌకల సామర్థ్యాలను రాష్ట్రపతి సమీక్షిస్తారు. ఈ కార్యక్రమంలో కీలకమైన యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు పాల్గొంటాయి. మిలాన్ అంటే:వివిధ దేశాలకు చెందిన నౌకాదళాలు ప్రదర్శనలో పాల్గొంటాయి. సముద్ర కార్యకలాపాల్లో పరస్పర సహకారం, సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించి నిర్వహించే కార్యక్రమమే మిలాన్. ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా టిఆర్అండ్బి స్పెషల్ సిఎస్ కృష్ణబాబు, ఐజి ఆపరేషన్స్ సిహెచ్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీకి నిధుల క్రెడిట్ సీఎం చంద్రబాబుదే

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - తరచూ ఢిల్లీ వెళ్లి నిధులు రాబట్టిన సీఎం చంద్రబాబు - నిర్మలమ్మ బడ్జెట్ భేష్ - షీ మార్ట్స్ ఏర్పాటుతో గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన - కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం - చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు - రాయలసీమలోనూ 'బుల్లెట్' పరుగులు - జిల్లాకో బాలికా హాస్టల్ ఏర్పాటు నిర్ణయంపై మంత్రి సవిత హర్షం**

**పెనుకొండ/శ్రీసత్యసాయి, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయింపు క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యంపై తరుచూ ఢిల్లీ వెళ్లి పీఎం నరేంద్ర మోడిని, ఇతర కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు రాబట్టారన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల వారికీ అనుకూలమైనదని కొనియాడారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఆదాయ పన్ను శాతం స్లాబ్ రేటు పెంపుదల ఎంతో మేలు కలుగుతోందన్నారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తొమ్మిదో పర్యాయం బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు. బడ్జెట్‌లో బాలికా విద్యకు, వ్యవసాయానికి, చేనేత, జౌళి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రతి జిల్లాలోనూ బాలికా హాస్టల్ ఏర్పాటు చేయడానికి కేంద్రం నిర్ణయించడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. ఈ హాస్టల్ ఏర్పాటుతో బాలికా విద్యాభివృద్ధికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రూ.12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపు, స్టాండర్డ్ డిడక్షన్ రూ.75 వేల వరకూ పెంపుదలతో ఉద్యోగులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. సామాన్య ఉద్యోగికి సైతం రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ లబ్ధి పొందుతుందన్నారు. గ్రామీణ మహిళల సాధికారతతో పాటు స్థానిక ఉత్పత్తులకు డిమాండ్ కలిగేలా మండల స్థాయిలో షీ మార్ట్స్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. షీ మార్ట్స్ వల్ల గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనతో ఆర్థిక భరోసా కలుగుతుందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

**నిధుల రాక క్రెడిట్ సీఎం చంద్రబాబుదే...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బడ్జెట్‌కు ముందు ఎన్నో పర్యాయాలు ఢిల్లీ వెళ్లి పీఎం నరేంద్రమోడిని, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను, ఇతర కేంద్ర మంత్రులను కలిశారన్నారు. ఆయన కృషి ఫలితమే బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ. 500 కోట్లు, రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.రూ.350 కోట్లు, తాగు, మురుగునీటి నిర్వహణకు రూ.800 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.3,320 కోట్లు, రాజధాని అమరావతికి రూ. 1,128.91 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. రాష్ట్రానికి నిధులు రాబట్టడం వెనుక సీఎం చంద్రబాబు ఎంతో కృషి ఉందని, ఈ క్రెడిట్ అంతా ఆయనదేనని మంత్రి సవిత తెలిపారు.



**చేనేత, జౌళి రంగానికి ఎంతో మేలు**

బడ్జెట్‌లో చేనేత, జౌళి రంగానికి పెద్దపీట వేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. దేశంలో కొత్తగా మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారన్నారు. మహాత్మాగాంధీ గ్రామ్ స్వరాజ్ పథకంలో భాగంగా ఖాదీ, హ్యాండ్లూమ్ రంగాలను బలోపేతం చేస్తామన్నారన్నారు. దేశ వ్యాప్తంగా మెగా టెక్స్ టైల్స్ పార్కుల ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలో ధర్మవరం, పిఠాపురం, మంగళగిరి పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందనున్నాయన్నారు. వాటితో రాష్ట్రంలో మరిన్ని టెక్స్ టైల్స్ పార్కులు, మెగా క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్ అందజేస్తున్నామన్నారు. రాబోయే ఏప్రిల్ ఫస్ట్ నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేయనున్నామన్నారు.

**రాయలసీమలో 'బుల్లెట్' పరుగులు**

రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు పరుగులు తీయనున్నాయని మంత్రి సవిత వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశ వ్యాప్తంగా ఏడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు ఏర్పాటు చేయనుందని, వాటిలో మూడు కారిడార్లు ఏపీ మీదుగా వెళ్లనున్నాయని తెలిపారు. రాయలసీమలో బుల్లెట్ ట్రైన్లు ఆగేలా దుద్దేబండ, హిందూపురంలో స్టేషన్లను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. బుల్లెట్ ట్రైన్ల రాకపోకలతో రాయలసీమకు ఎంతో మేలు కలుగుతుందని, యువతకు, ఉద్యోగులకు, వ్యాపారులకు మరింత లబ్ధి కలుగనుందని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా శ్రీసత్యసాయి జిల్లాలో రూ.270 కోట్లతో సోమందేపల్లి-తూముకుంట నుంచి నాలుగు రహదారుల లైన్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించిందన్నారు. వికసిత్ భారత్ -2047 లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని మంత్రి సవిత తెలిపారు.

## వైసీపీ చర్యలపై అప్రమత్తంగా ఉండండి.. సీనియర్ మంత్రుల హెచ్చరిక



**అమరావతి, (రాజధాని వార్తలు):** కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలతో టీడీపీ సీనియర్ నేతలు మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వైసీపీ కవ్వింపు చర్యల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని వైసీపీ ప్లాన్ చేస్తోందని.. అందుకే ఆ పార్టీ నేతలు బూతు పురాణం ఎంచుకున్నారని మంత్రులు తెలిపారు. వారి ట్రాప్‌లో పడొద్దని టీడీపీ నేతలకు సూచించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలంతా వైసీపీని చీదరించుకుంటున్నారన్నారు. 20 నెలలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని.. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వారు తెలిపారు. ఇటీవల కాలంలో వైసీపీ నేతలు రెచ్చగొట్టే వ్యాఖ్యలతో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారని సీనియర్ మంత్రులు తెలిపారు. రెండు రోజులుగా జరిగిన సంఘటనపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వైసీపీ ఇలా చేయడం వల్లే 2024లో ప్రజలు వారికి అధికారం లేకుండా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

## ప్రజా ఆగ్రహంతోనే అంబటిపై దాడి : మంత్రి కొల్లు రవీంద్ర

**కృష్ణాజిల్లా, (రాజధాని వార్తలు):** ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టు పట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డు పక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ఫైర్ అయ్యారు. ప్రజలు ఆగ్ర హంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. కులానికి అంటగట్టి రాజకీయ లబ్ధి పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్టులు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.




## ట్రావెల్ ఏజెన్సీ మోసం.. ఇబ్బందుల్లో ప్రయాణికులు




**కడప, (రాజధాని వార్తలు):** కడప కేంద్రంగా సాగుతున్న ఒక భారీ ట్రావెల్ మోసం వెలుగులోకి వచ్చింది. ఆధ్యాత్మిక యాత్రల పేరుతో అమాయక పర్యాటకులను నమ్మించి, విదేశీ గడ్డపై వారిని గాలికొదిలేసిన ఈ ఘటన బాధితులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కడప నగరానికి చెందిన 'గో న్యూ హాలిడేస్' అనే ట్రావెల్ ఏజెన్సీ రామేశ్వరం, శ్రీలంక టూర్ ప్యాకేజీల పేరుతో భారీ వసూళ్లకు పాల్పడి.. తీరా అక్కడికి వెళ్లాక పర్యాటకులను నట్టేట ముంచింది.

**ఏం జరిగిందంటే..**

కడప కేంద్రంగా ఉదయ భాస్కర్ అనే వ్యక్తి ఈ ట్రావెల్ ఏజెన్సీని నడుపుతునట్లు బాధితులు గుర్తించారు. ఒక్కో పర్యాటకుని వద్ద సుమారు రూ.60 వేలు వసూలు చేసి, శ్రీలంక టూర్ ప్యాకేజీని ఖరారు చేశారు. శ్రీలంకలో తమ ప్రతినిధి రిసీవ్ చేసుకుంటాడని.. వసతి, భోజన సౌకర్యాలున్నీ తామే చూసుకుంటామని నమ్మబలికారు. బెంగళూరు నుంచి 11 మంది, హైదరాబాద్ నుంచి 40 మంది పర్యాటకులు శ్రీలంక చేరుకోగా.. అక్కడ వారిని పట్టించుకునే వారేలేకుండా పోయారు. ప్రస్తుతం వీరంతా అక్కడి లోకల్ ట్రావెల్ సంస్థల సాయంతో తలదాచుకుంటున్నారు.

**బాధితుల ఆవేదన..**

ప్రస్తుతం శ్రీలంకలో ఇబ్బందులు పడుతున్న బాధితులు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ నెల 6న తిరుగు ప్రయాణం టికెట్లు బుక్ చేశారని.. అయితే నిందితుడు వాటిని ఎక్కడ రద్దు చేస్తాడోనని బాధితులు భయపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి.. తాము సురక్షితంగా ఇంటికి చేరేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

**కఠిన చర్యలు..**

కడప కేంద్రంగా పనిచేస్తున్న 'గో న్యూ హాలిడేస్' ట్రావెల్ ఏజెన్సీ మోసం తీవ్ర కలకలం రేపుతోంది. విదేశీ టూర్ పేరుతో సామాన్యలను మోసం చేయడం తీవ్ర నేరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఉదయభాస్కర్ అనే వ్యక్తిపై ఏపీ ప్రభుత్వం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ట్రావెల్ ఏజెన్సీలు టూర్లు ప్లాన్ చేసేటప్పుడు, ఆ సంస్థ రిజిస్ట్రేషన్ వివరాలు, గత ట్రాక్ రికార్డ్, పర్యాటకుల రివ్యూలను క్షుణ్ణంగా పరిశీలించాలని బాధితులు సూచిస్తున్నారు.

# జిల్లా స్థాయి కమిటీలతో పాటు, గ్రామస్థాయి కమిటీలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తాం







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని జిపిఆర్ కళ్యాణ మండపం నందు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వ యకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ స్థాయి పార్టీ సం స్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ మరియు నెల్లూరు నగర నియోజకవర్గ సమన్వయకర్త పర్వత్‌రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి కమిటీలతో పాటు, గ్రామస్థాయి కమిటీలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తాం. గ్రామస్థాయిలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గుర్తించి, ప్రోత్సహించి, వారికి సముచిత స్థానం కల్పిస్తాం. నెల్లూరు రూరల్‌లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎవరికి భయపడటం లేదు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి గ్రామ స్థాయిలో పటిష్టమైన సైన్యం అవసరం, నెల్లూరు రూరల్ 8 వేల మందితో జగనన్న సైన్యాన్ని తయారు చేస్తున్నాం. ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో దారుణ పరిస్థితి చూస్తు న్నాం. కూటమి నాయకులకు పోలీసులు దగ్గరుండి ఫ్లెక్సీలు కట్టిస్తున్నారు, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్లెక్సీలు మాత్రం వారే దగ్గరుండి తీయిస్తున్నారు. చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశముల మేరకు ఈ రోజు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామ స్థాయి నుండి వార్డు స్థాయి వరకు అన్ని విభాగాల కమిటీల ను ఏర్పాటు చేయడం జరిగింది. కావున వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలోని అన్ని విభాగాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు అందరు సంఘటితముగా కష్టపడి పనిచేసి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యే విధంగా ఆ దిశగా కష్టపడి పనిచేయాలని కోరుకుంటు న్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా జగన్నాథ రథయాత్ర

- జన సంద్రంలా భక్తజనం - రథయాత్రను ప్రారంభించిన విపిఆర్ దంపతులు
- దైవ చింతనతోనే సన్మార్గం సాధ్యం - ప్రతి ఇంట్లో భగవద్గీత వినిపించాలి
- ఇస్కాన్ అంతర్జాతీయ స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తోంది





**కోవూరు, (రాజధాని వార్తలు):** దైవ చింతనతో మన చింతలన్నీ మాయం అవుతాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ అన్నారు. శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ సమీపం నుంచి 13వ జగన్నాథ రథయాత్ర కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు ఇస్కాన్ ప్రతినిధి సుఖదేవ్ స్వామితో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. జగన్నాథ రథయాత్రకు వేమిరెడ్డి దంపతులు 6 లక్షల విరాళం అందించిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. దేవుడిని ప్రజల వద్దకు చేర్చేలా ఈ రథయాత్రను ఇస్కాన్ సంస్థ నిర్వహిస్తోందన్నారు. గత ఏడాది రథయాత్రలో పాల్గొనలేకపో యానని, ఈసారి అవకాశం వచ్చిందన్నారు. 1966లో ఏర్పాటు అయిన ఇస్కాన్ దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. నిరుపేదలకు ఉచి తంగా భోజనం కూడా అందిస్తోందని చెప్పారు. భగవద్గీతను ప్రతి ఇంటికి చేర్చేలా వారు చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదివి ఆచరించాలని సూచించారు. ఈ రథయాత్రలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. ఇస్కాన్ సంస్థ చేపట్టిన 13వ జగన్నాథ రథయాత్రలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు.

భగవంతుడి కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఇస్కాన్ సంస్థ అక్షయపాత్ర ద్వారా ఎంతో మంది ఆకలి తీర్చుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష, టీడీపీ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరిరెడ్డి, పుర ప్రముఖులు స్థానిక భక్తులు తదితరులు ఉన్నారు.

# పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులను పరామర్శించిన చేజర్ల వేంకటేశ్వర రెడ్డి



**కోవూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉన్న టీడీపి నేతలకుటుంబలను జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి శనివారం వారి వారి నివాసలకు వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు పట్టణ 10వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు సమీప బంధువు కాకర్ల వెంకటరావు ఇటీవల శివక్యం చెందగా నెల్లూరులోని నవాబు పేట ఎఫ్‌సిఐ కాలనీలోని వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వరరెడ్డి పరామర్శించారు. తెలుగుమహిళా నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొమారి విజయమ్మ మాతృమూర్తి ఇటీవల శివైక్యం చెందగా నెల్లూరు జాకీర్ హుస్సేన్ న్యూ కాలనీలోని వారి నివాసంలో విజయమ్మను వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి రోజు పరామర్శించారు. 7వ డివిజన్ టీడీపీ ప్రధాన కార్యదర్శి కాకురు ప్రభాకర రెడ్డి సతీమణి ఇటీవల శివైక్యం చెందగా, నెల్లూరులోని వారి నివాసంలో ప్రభాకర రెడ్డిని వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి ఈరోజు పరామర్శించారు. ఆయనతో పాటు టీడీపీ నాయ కులు పి ఎల్ రావు, ఎస్కె రసూల్, పివెంగయ్యనాయుడు, ఇంటూరు విజయ్, పులుసు వాసు, దూబిశెట్టి కళ్యాణి, గురు ప్రసాద్, రమణ రావు, మోపూరు సాయి కిరణ్ టీడీపి నాయకులు తదితరులు ఉన్నారు.

# కృష్ణా జిల్లా పాత్రికేయ మిత్రులకు సమాచారం

**విజయవాడ, (రాజధాని వార్తలు):** 2026 అక్రెడిటేషన్‌కు సంబం ధించిన జి.ఓ.మంగళవారం సాయంత్రం లోపల ఇస్తామని సమా చార శాఖ ఆర్.జె.డి. సూర్య చంద్ర రావు హామీ ఇచ్చారు. దీంతో బుధవారం మచిలీపట్నంలో జరగాల్సిన ధర్నాను వాయిదా వేస్తున్నాము. ఆర్.జె.డి.ను కలిసిన వారిలో వీర్ల శ్రీ రామ్ యాదవ్, ఏ.పి. ఎంపీయనాల్డ్ న్యూస్ పేపర్ అసోసియేషన్ అధ్య క్షులు దాసరి నాగరాజు, ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్ ఉన్నారు. ఇప్పటికే వెరిఫై అయిన "వెటరన్ జర్నలిస్ట్" అక్రిడిటే షన్ క్లియర్ చేసినట్లు వారు తెలిపారు.

తొందరలో మిగతా "వెటరన్ జర్నలిస్ట్" అప్లికేషన్‌లను వెరిఫై చేసి కమిటీ దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన అందరికీ న్యాయం చేస్తామని వారు తెలిపారు. సోమవారం ఉదయం మంత్రి కొల్లు రవీందర్‌ను జిల్లా మీడియా కమిటీ సభ్యులు సోమేశ్వరరావు, శ్రీకాంత్, స్థానిక జర్నలిస్టు మిత్రులు కలిసి, కృష్ణాజిల్లా జర్నలి స్టులకు సంబంధించి తక్షణమే జి.ఓ. ఇష్యూ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# విశాఖపట్నంలో ఆల్ ఉమెన్ టూ వీలర్ సేఫ్టీ ర్యాలీ




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో మహిళల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ఏపీ రవాణా శాఖ, విశాఖపట్నం నగర ట్రాఫిక్ పోలీస్ శాఖ, విశాఖ నగర భద్రతా మండలి మరియు ఫెమి రైడర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు "ఆల్ ఉమెన్ టూ వీలర్ సేఫ్టీ ర్యాలీ" విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భద్రతా అవగాహన సదస్సుతో ప్రారంభమై, అనం తరం విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డా.శంకరత బాగ్చి, ఐపీఎస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జగదాంబ జంక్షన్, రాంనగర్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, సెంట్రల్ పార్క్ వంటి నగరంలోని కీలక ప్రాంతాల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు పోలీస్ కమిషనర్ కె.ప్రవీణ్ కుమార్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ ప్రసంగించారు. విశాఖ నగర భద్రతా మండలి రోడ్ ట్రాఫిక్ జాయింట్ సెక్రటరీ సి.బాలసతీష్ సమావేశానికి అధ్యక్షత వహించారు. రోడ్డు భద్రతలో హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తూ పిలియన్ రైడర్లకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ ర్యాలీలో పాత్రా సీఈఓ లక్ష్మీ ముక్కా, ఫెమి రైడర్స్‌కు చెందిన రాధిక బెహ్రాతో పాటు అనేక మంది మహిళా రైడర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లా డుతూ, ప్రతి రైడర్ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిం చాలని, హెల్మెట్ ధరించాలని, రక్షణాత్మక డ్రైవింగ్‌ను అలవాటు చేసుకోవాలని సూచించారు.

# 5న సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సు



**గుంటూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని అన్ని సాగునీటి సం ఘాల అధ్యక్షులతో ఈ నెల 5వ తేదీన సదస్సును నిర్వహిస్తు న్నారు. "మన నీరు–మన భవిష్యత్తు" సాగునీటి సంఘాల పాత్ర శీర్షికన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ సదస్సు అమరావతిలో హైకోర్టు దగ్గర పెరేడ్ గ్రౌండ్స్‌లో 5వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటల నుండి జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి భారీ ఎత్తున సాగునీటి సంఘాల అధ్యక్షులు హాజరు కానున్నారని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ సదస్సు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ బి.రాంబాబులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం పరిశీలించారు. భోజన వసతి ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, ఏఎస్పీ ఏ.టి.వి రవి కుమార్, డిఎస్పీ టి.మురళీ కృష్ణ, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, జిల్లా పంచాయతీ అధికారి బి.వినాగ సాయి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# "కూటమి ప్రభుత్వానికి కాకాణి సవాల్"





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండల కేంద్రంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన మాజీ మంత్రి వర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. తనపై పచ్చ పత్రికలు రాసిన అసత్య కథనాలకు వివరణ ఇచ్చిన కాకాణి. తెలుగుదేశం అనుకూల మీడియా, పచ్చ కళ్లద్దాలు ధరించి, పచ్చ పార్టీకి అనుకూలంగా,పక్షపాతంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డ కాకాణి. తనతో పాటు తన అనుచరులకు 53 కోట్ల పెనాల్టీ పడిందని కొన్ని పచ్చ పత్రికలు చంద్రమోహన్ రెడ్డి ప్రోద్బలంతో తప్పుడు వార్తలు రాశాయ్ అందులో నిజం లేదు. మైనింగ్ శాఖ జారీ చేసిన షోకాజ్ నోటీసులు, డిమాండ్ నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. అస్తవ్యస్తంగా విజిలెన్స్ రిపోర్ట్ ఇచ్చిన ఆధారంగా తూతూమంత్రంగా ఇచ్చిన నోటీసులకు విలువ లేదని కోర్టు స్పష్టం చేసింది. ఏవైనా ఆధారాలు ఉంటే వాటిని ముందుగా అందించి, వారి వివరణ తీసుకున్న తర్వాతే తదుపరి చర్యలు తీసుకోవాలని హైకోర్టు సూచించింది. తిరుమల ప్రసాదంలో లేని కొవ్వును సృష్టించినట్టు కొన్ని వార్త పత్రికల్లో నామీద కావాలనే తప్పుడు వార్తలు రాశారు. విజిలెన్స్ నివేదికలో చవ్వా చంద్రబాబు నాయుడు గ్రావెల్ తరలించాడని స్పష్టంగా పేర్కొన్నా, చంద్రబాబు తెలుగుదేశం పార్టీకి చెందిన వాడు కావడంతో ఎటువంటి నోటీసులు మైనింగ్ శాఖ ఇవ్వకపోవడం దుర్మార్గం. జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు కూడా స్పష్టంగా చవ్వా చంద్రబాబు నాయుడు (సిబిఎన్) అనే వ్యక్తే గ్రావెల్ తీసిన ట్లుగా విజిలెన్స్ ఆధారాలు ఉన్నాయని తెలిపారు. చవ్వా చంద్ర బాబు నాయుడు నాకు అనుచరుడని సోమిరెడ్డి ఆరోపిస్తున్నాడు, సిబిఎన్ నన్ను చూసినట్టుగా కానీ, కలిసినట్టుగా కానీ ఆధారాలు లేవ్, నిద్ర లేచినప్పటి నుండి సోమిరెడ్డితో ఉంటాడని ఆధారాలున్నాయ్. 2014 నుండి 2019 వరకు సోమిరెడ్డి ఎమ్మెల్సీగా, మంత్రిగా ఉన్నప్పుడు దోచుకున్న గ్రావెల్ గుంటలు చూపించి, చవ్వా చంద్రబాబునాయుడు నా అనుచరుడని చెప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పేర్లు చేర్చి, గ్రావెల్ తరలించిన చంద్రబాబు నాయుడు పేరు విజిలెన్స్ రిపోర్టులో లేకకుండా చేయడం దారుణం. అధికారులు కావాలనే కక్షపూరిత తనంతో చేసిన దారుణాలను కోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పు మీకు చెంపపెట్టులాంటిది, మాపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా వీగిపోతాయ్. గ్రావెల్‌తో సంబంధం లేని మా అనుచరుల పేర్లు పెట్టడం దుర్మార్గం, సోమిరెడ్డి ఉదయం నిద్ర లేచినప్పుడు నుండే ఎవరి మీద బురద చల్లదామా అని చూస్తుంటాడు. అధికారులు చదువు,సంధ్యలు లేని సోమిరెడ్డిలాంటి వెదవ దగ్గర సలహాలు తీసుకొని తప్పుడు నోటీసులు ఇవ్వడం మానుకోవాలి. మేము ఎటువంటి తప్పు చేయలేదు, ఎవరికీ 53 రూపాయలు కూడా కట్టవలసిన అవసరం లేదు, మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉంది, ఇలాంటి దొంగ కేసులు ఎన్ని పెట్టినా మేం ధైర్యంగా ఎదుర్కొంటాం. ఈ రోజు మీరు చేస్తున్న దోపిడీ నాగం బోట్ల వారి కండ్రిగకి వెళ్లితే బట్టబయలవుతుంది, వందల కోట్ల రూపాయల గ్రావెల్‌ను అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. గ్రావెల్‌కి అనుమతులు ఇచ్చారా అని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగితే మేము అనుమతులు ఇవ్వలేదు అని స్పష్టం చేశారు, మైన్స్ అండ్ జియాలజీ వాళ్ళను అడిగితే ఇచ్చాము! ఇవ్వలేదు అని చెప్పలేని దుస్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో సర్వం దోపిడీ మయమవుతుంది, రామదాసు కండ్రిగ సమీపంలో తాటి మాను లోతు గుంతలు పెట్టి గ్రావెల్ కొల్లగొట్టారు. మీరు కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తారు, మేము ఆరోపణలతో పాటు ఆధారాలు కూడా చూపిస్తున్నాం. ఇసుక రీచ్ లల్లో స్కానర్లు పెట్టి దోచుకుంటున్నది మీరు కాదా? ఏ ప్రభుత్వంలో అయినా ఇలాంటి దారుణాలు చూశామా. సోమిరెడ్డి పెట్టే దొంగ కేసులకు, బ్లాక్ మెయిల్‌కి భయపడే వాళ్ళం కాదు, ఏదైనా ధైర్యంగా ఎదుర్కొంటాం. గ్రావెల్‌పై మీరు పెట్టిన దొంగ కేసులో కోర్ట్ షోకాజ్ నోటిస్, డిమాండ్ నోటీస్ చూసిన వెంటనే మరో వాయిదా లేకుండానే కొట్టివేసిందంటేనే మీకు అంతకన్నా సిగ్గుమాలి తనం ఇంకోటి ఉంటుందా. ఇంగిత జ్ఞానం లేని వెధవ చెప్పిన అవాస్తవాలను కొన్ని పచ్చ పత్రికలు నిజనిర్ధారణ చేసుకోకుండా రాశాయి. పచ్చపత్రికలు మా మీద లేని వాస్తవాలు వంద రాసినా భయపడం, మేము తప్పు చేయలేదు కాబట్టే మీడియా ముందుకు వచ్చి వివరణ ఇస్తున్నాం. మీ చెంప పగలగొట్టేటట్టు హైకోర్టు తీర్పునిస్తే, దాన్ని కప్పిపుచ్చేందుకు పునర్విచారణ అని కట్టు కథలు రాశారు.. హైకోర్టు నోటీసులు కొట్టి వేయడం వాస్తవం కదా. మీరు తప్పుడు నోటీసులు ఇచ్చారు కాబట్టి మేము నోటీసులను కొట్టేస్తున్నాం అని హైకోర్టు వెంటనే తీర్పు ఇచ్చింది. మేము ఎక్కడా పొరపాటు చెయ్యలేదు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నీతిగా నిజాయితీగా పని చేశాం, మీలాగా ఇరిగేషన్‌లో పనులు చేయకుండానే దొంగ బిల్లులు పెట్టుకోలా. నేను సోమిరెడ్డికి ఛాలెంజ్ విసురుతున్నా ఇరిగేషన్ పనుల్లో విజిలెన్స్ ఎంక్వయిరీ వేశామన్నారు విజిలెన్స్ రిపోర్ట్ బయట పెట్టగలరా, మీకు దమ్ముంటే సిబిఐతో విచారణకు నేను సిద్ధం మీరు సిద్ధమా? వైఎస్ఆర్ సీపీ హయాంలో షటర్ల దగ్గర పొరపాటు జరిగిందని మాట్లాడావ్ దాని మీద విచారణ చెయ్యమని చెప్పా,షట్టర్ల కాంట్రాక్ట్ దగ్గర బిల్లులు పెట్టించి డబ్బులు తీసుకున్నది నువ్వు కాదా సోమిరెడ్డీ, మీకు సిగ్గు, శరం,మానం అభిమానం ఏమీ లేవు నిద్రలేచినప్పటి నుండి అబద్ధాలు చెప్పడం తప్ప ఒక్క మంచి పని చేసిన దాఖలాలు లేవు.

ఇప్పటికైనా మా మీద పడి ఏడవడం మానేసి, ప్రజలకు నాలుగు మంచి పనులు చేయండి. సోమిరెడ్డికి దమ్మూ, ధైర్యం ఉంటే మా మీద ఆరోపణలు చేయడం మానేసి,పచ్చ పత్రికలో వ్రాయించడం మానుకొని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకుండా కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ ద్వారా విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించగలడా అని సవాల్ విసురుతున్నా.

# రూ. 85 లక్షలతో గంగవరం గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

**- సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ విధానం - ప్రజల అవసరాన్ని తన అవసరంగా భావించి 1వ తేదీ ఆదివారం వస్తే ఒక రోజు ముందే పెన్షన్ అందిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు - 15 వ ఆర్థిక సంఘ నిధులు సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలి - వైసీపీలో పునాదులేస్తే టీడీపి అధికారంలోనికి వచ్చాక పూర్తి చేస్తున్నాం : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**








**కోవూరు (గంగవరం), (రాజధాని వార్తలు):** వృద్ధులు, దివ్యాంగుల అవసరాలను తన అవసరంగా భావించి 1వ తేదీ ఆదివారం అయినందున 31నే ఒక రోజు ముందే పెన్షన్ అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో పెన్షన్ పంపిణీ అనంతరం 80 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకుగా బాధ్యతను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్నారని కొనియాడారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమాలే కాదు అంతకు మించిన మానవత్వం వుంది అని చెప్పడానికి పెన్షన్లు ఒక రోజు ముందు ఇవ్వడమే నిదర్శనమన్నారు. ఇలాంటి సహృదయం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట ప్రజల అదృష్టం అన్నారు. గ్రామాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానానికి కట్టుబడి గత ప్రభుత్వ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన సచివాలయ భవనాన్ని 43 లక్షలతో పూర్తి చేసిన సంఘటన గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఎవరు శంఖుస్థాపన చేశారు అన్న విషయాన్ని పక్కన పెట్టి ప్రజావసరాలకే తాను ప్రాధాన్యత యిస్తానన్నారు. గంగవరం గ్రామంలో 43 లక్షల 60 వేలతో సచివాలయ భవనం, శ్రీనివాసపురం కాలనీలో 4 లక్షలతో సిమెంట్ గంగవరం గ్రామంలో 5 లక్షలతో మరో సిమెంట్ సిమెంట్ రోడ్లు. గంగవరం కాలువపై 10 లక్షలతో కల్వర్టు నిర్మాణంతో పాటు గంగవరం గ్రామ సమీపంలోని గంగవరం ఛానల్ మరియు దాని అనుబంధ సాగునీటి కాలువలను ఇరిగేషన్ శాఖ ద్వారా 28 లక్షల 18 వేలతో మరమత్తు పనుల ప్రారంభోత్సవాలు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. 15వ ఆర్థిక సంఘ నిధులు సర్పంచులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె స్థానిక సర్పంచ్‌కు సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్నికల హామీలైన 'సూపర్ సిక్స్' పథకాలైన తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: కల్పించే స్త్రీ శక్తి, గృహిణులకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందచేసే దీపం పథకం, అన్నదాత తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు, సాగునీటి వరికి గిట్టుబాటు ధర, కాలువల పూడికతీత, రైతులకు పుష్కలంగా యూరియా పంపిణి చేసిన విషయాలను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. టిడిపి కోవూరు మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి జొన్నవాడ ఆలయ చైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి,, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమారు అశోక్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, సర్పంచ్ ఏడెం లక్ష్మి కుమారి, స్థానిక టిడిపి నాయకులు శ్రీధర్ నాయుడు, లక్ష్మి నరసింహారెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఇనమడుగు పెంచలయ్య, విన్నకోట రాఘీ, జహంగీర్, జమీర్, ఫైరోజ్, కూటమి నాయకులు, బూదూరు శివకుమార్, మండలం టీడీపి కూటమి నేతలు వివిధ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సేవలు ఎనలేనివి



**- వెంటనే స్పందించి పింఛన్ మంజూరు చేసిన ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు**

**కొడవలూరు, (కోవూరు), (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామానికి చెందిన ఆత్మకూరు ఆదెమ్మ భర్త బాలచంద్ర మరణించడంతో ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెంటనే స్పందించి మానవీయ కోణంలో చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమెకు రావాల్సిన స్పౌస్ పెన్షన్ వెంటనే మంజూర య్యేలా చొరవ చూపి ఆ కుటుంబానికి ఆదుకున్నారని బాధితులు రాలు ఆదెమ్మ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అండగా నిలుస్తున్న మన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఆదెమ్మ మరియు యల్లాయపాలెం గ్రామ స్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాలు మేరకు టీడీపి సీనియర్ నేత బూలోకం విజయకు మార్ బాధితురాలుకు పింఛన్

# ఇస్కాన్ జగన్నాథ రథయాత్రను ఎంపీ దంపతులతో కలిసి ప్రారంభించిన వి.బి.ఆర్



**- శోభాయమానంగా సాగిన రథయాత్ర**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర వీధుల్లో శనివారం ఇస్కాన్ వారి జగన్నాధ రథయాత్ర శోభాయామానంగా సాగింది. ఈ రథయాత్రకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులతోపాటు వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. రథయాత్రను జండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, భక్తి భావన పెంపొందించేందుకు ఇస్కాన్ ప్రపంచాన్ని అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు.

# మాజీ మంత్రి నల్లపరెడ్డిని కలిసిన పెనుబల్లి గ్రామ వైసీపీ నాయకులు

**బుచ్చిరెడ్డిపాలెం/కోవూరు, (రాజధాని వార్తలు):** బుచ్చి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తాళ్ల వెంకటేశ్వర్లు, గుమ్మా భాస్కర్, గుమ్మా రఘురామయ్య, కోరికల చంద్రశేఖర్ పందేళ్ళ వంశి మరియు స్థానిక వైసీపీ నాయకులు కలిసి శనివారం మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ని నెల్లూరులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేయాల్సిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాలెం రూరల్ మండల అధ్యక్షులు



చెర్లో సతీష్ రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు కలవ బాలశంకర్

# సంపాదకీయం

## నీకు ఎవరూ లేరు, ఇక భయం లేదు!

విరామ చిహ్నాలను తన్నిపారేసి, అవునూ కాదని నానుస్తూ, దీర్ఘంగా అర్థరాహిత్యాన్ని మోస్తూ పాకుతున్న వెయ్యి కాళ్ల కీటకాల్లా కనపడతాయి కాఫ్కా వాక్యాలు (కానీ ఏ ఒక్క అక్షరమూ నిరర్థకం కాదు). పదం పక్కన పదాన్ని దీక్షగా కూర్చోపెట్టి, పాఠకుడి చుట్టూతానే వాడి ఆజన్మాంత కారాగారవాసాన్ని కడుతూ, వాణ్ణి ముట్టడించేందుకు పటిష్ఠంగా నిర్మాణమవుతున్న కోటలు అనిపిస్తాయి కాఫ్కా కథలు. తన అస్తిత్వం బందీ కాబడిందని గ్రహించటం మానేసిన మనిషి ఇష్టంగా ఇరుక్కుపోయి, సంతోషంగా ఇబ్బందిని అనుభవిస్తూ వస్తున్న శిక్షాగృహాల నమూనాలు కూడా ఆ కథలు. ఆ శిక్షాగృహాల గోడలను పగులగొట్టుకోవటానికి ఉపయోగపడే పదునైన గొడ్డళ్ళు కూడా ఆ కథలే. కాఫ్కా రచనలు పాఠకులను ఈ భూమ్మీంచి కాస్త ఎత్తులో ఉపరిభ్రమణం చేయిస్తూ మానవ జీవిత అస్తిత్వాన్ని, దాని నుండి విడివడి, కొంచెం పైనుండి గమనించేట్టు చేస్తాయి. "అదిగో! అది నీ బందీఖానా. నీవు అక్కడ బ్రతకవలసిందే, పై అప్పీలు చేసుకునే వీలు కూడా నీకు లేదనే తీర్పు ఇచ్చేశారు" అనే హెచ్చరికా చేస్తాయి. అయితే ఆ శిక్షను మోసుకుని ఇక్కడకు వచ్చిపడ్డ మనిషి ఏం చెయ్యాలి? మామూలుగా ఏం చేస్తుంటాడుట? తనకు విధించిన తీర్పును ఎదిరించే ప్రయత్నంలో రకరకాల వాదనలు చేస్తూ (ఏ "వాదమై' 'నా వీగిపోయేదే), తన వాదమే తన అస్తిత్వం అని చెప్పుకుంటుంటాడు. 'మెటమార్ఫసిస్' కథలో గ్రెగర్ సంసా యాంత్రిక జీవితంతో విసిగి, మానవుడిగా తన ఉనికి అర్థరహితం కాకూడదనుకున్న మెలకువ తెచ్చుకున్న కీటకంగా మేలుకుంటాడు. 'ద జడ్జిమెంట్' అనే కథలో జార్జ్ తన 'జీశ్రీతివనిజీబితినీని వేదన'కు మందుగా పని చేసేది వివాహమా, రచనా వ్యాసంగమా అనే సందిగ్ధతలో తలమునకలవుతుంటే, తండ్రి "ఏట్లో దూకిచావు" అనే తీర్పు ఇస్తాడు. 'ద ట్రయల్' నవలలో జోసెఫ్ కె.సాదాసీదా బ్యాంకు ఉద్యోగిగా గానుగ ఎద్దులా తలవంచి బతికేస్తుంటే చెయ్యని పాపానికి ఒకరోజు పొద్దున్నే కోర్టు మనుషులొచ్చి "నిన్ను అరెస్ట్ చేస్తున్నాం" అంటారు. 'ద కాసల్' నవలలో ఐ. మానవసంచారం, ఎటువంటి ఆఫీస్, ఏ పై అధికారీ లేని ఊరుకు లాండ్ సర్వేయరుగా బదిలీ చేయబడతాడు. ఇలా కాఫ్కా పాత్రలకు శిక్షలు పడుతుంటాయి, కానీ వారి నేరం ఏమిటన్నది వారికి ఎవరూ చెప్పరు. న్యాయం కోరుతూ ఎటు పోవాలో ఎవర్ని కలవాలో తెలియదు. అసలు న్యాయస్థానం ఎక్కడుందో దానికి ప్రవేశం ఎలానో తెలీక గిజగిజలాడతారు. కాఫ్కా సున్నితమైన మనసు మీద ప్రతి ప్రభావమూ అత్యంత గాఢంగా పడేది. తీవ్ర మనస్తత్త్వ చింతన చేసేవాడు కాబట్టి తనను తాను ఏ పక్షపాతం లేకుండా విశ్లేషణ చేసుకునేవాడు. ఈ కారణంతోనే నిజజీవితంలోని సంఘటనలను, వ్యక్తులను కాఫ్కా ఉన్నదానికంటే చాలా తీక్షణంగా కథల్లో చిత్రించాడు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని కాఫ్కా చెప్పినపుడు, "ఆ పిల్ల కుచ్చుల జాకెట్ ఏదో వేసుకొని ఉంటుంది, ఆ యూదు ఆడవాళ్ల వేషాలివన్నీ. నీవు వెంటనే పడిపోయి ఆ పిల్లతో పెళ్లి అనేస్తున్నావు" అన్న తండ్రి మాట, 'ద జడ్జిమెంట్' కథలో "ఏట్లో మునిగి చావు" అయింది. కఠినుడైన కథలోని తండ్రి నిజానికి కాఫ్కా స్వంత అంతరంగమే. వాస్తవ జీవితంలోని ప్రేరకాలను "ఇవి అసంబద్ధం" అనిపించే తీవ్రతతో రచనలోకి తేవడమే కాఫ్కా క్రాఫ్ట్. ఆ ప్రేరకాల ప్రభావాన్ని పెను బూతద్దంలో చూపిస్తూ భయోపేతంగా నిలబెడుతూనే, మరోవైపు ఇది కేవలం పీడకల అని రద్దు చేయడం కాఫ్కా కళ. అతని కథల్లోని వివిధ పాత్రలన్నీ తన అంతఃచేతనలోంచి వచ్చినవే. నేరభావన, తిరగబడాలనే తత్త్వం ? మనిషి అంతఃకరణ అనే నాణానికి ఇరుముఖాలుగా చూపిస్తాడు. "నేను ఏ పాపం ఎరుగను అని ఎప్పుడూ అనుకోకు", "దేవుడి చికాకుకు రూపాలం మనం, మనకు నిష్కృతి లేదు", ఈ రెండూ కాఫ్కా వాక్యాలే. సగటు మనిషికి న్యాయం ఎంత అలభ్యమో 'బిఫోర్ ద లా' అనే కాఫ్కా స్కెచ్‌లో ఉంది. న్యాయగృహం ఎదుట ఒక కాపలావాడు నిల్చునుంటాడు. ఒక మనిషి అక్కడకు వచ్చి నన్ను లోపలికి వెళ్లనివ్వు అంటాడు. ద్వారపాలకుడు "ఇప్పుడు కాదు" అంటాడు. అలా ఏళ్లతరబడి పదే పదే ద్వారపాలకుడిని "నేను లోపలకు పోవచ్చా? పోవచ్చా?" అని అడుగుతునే ఆ పాత్రకు వార్థక్యం, అంతిమ ఘడియలు వచ్చేస్తాయి. చివరకు చుట్టూ చీకటి పడిపోయింది అని మూసి ఉన్న ఆ ద్వారపు సందులోంచి ఇవతలకి కనపడుతున్న వెలుగు వల్ల తెలుస్తుంది. వంగిపోయి క్షీణించిన ఆ మనిషి కాపలావాడిని అడుగుతాడు, "ఇక్కడ లోపలికి అనుమతి అడుగుతూ నేను తప్ప ఇంకెవరూ ఎందుకు రాలేదు?" అని. ఈ ముసలోడు మరో అరక్షణంలో ఎలాగూ చనిపోతాడని దయతలచి ఆ కాపలావాడు, "ఈ ద్వారం ఉన్నది కేవలం నీకోసం మాత్రమే, మరెవరూ ఇక్కడకు వచ్చే అవకాశం లేదు, కానీ నీవు ఈ తలుపులు దాటే వీలు లేదు, నిన్ను అనుమతించే అధికారం నాకూ లేదు," అని ఆ ముసలి చెవిటి చెవిలో గట్టిగా అరిచి చెప్తాడు. ఆ కనపడే ద్వారం దాటగలిగితే తమకు న్యాయమూ, పరమ స్వేచ్ఛారూపమైన అస్తిత్వమూ దొరుకుతాయని కాఫ్కా పాత్రల నమ్మకం. కానీ లోపలకు పోయే అనుమతి వాళ్లకు ఎప్పటికీ దొరకదనీ తెలిసిన నిస్సహాయులు వారు. షోపెన్‌హోవర్ ద్వారా కాఫ్కా పైన ఉపనిషత్తుల ప్రభావం ఉండే అవకాశం లేకపోలేదు. అతని డైరీలు ఉత్తరాల్లో అందుకు ఆధారముంది. జిజ్ఞాసువుగా ఎంత దూరం వెళ్లగలడో వెళ్లాడు. క్రిస్టియానిటీ అయినా జుడెయిసమ్ అయినా ఉపనిషత్తులైనా ఏం చెబుతున్నాయో విన్నాడు, అంతవరకే. అవి ఉన్నది అని చెప్పిన ఆ పరమసత్యాన్ని చూచానని ఎక్కడా అబద్ధం చెప్పలేదు. 'ఈ జీవితం ఏమిటి?' అనే సత్యాన్వేషణ చేయవలసిందే మనిషి, కానీ కడపటికి ఒక ఆవలి ఒడ్డో, ఒక సత్యమో, ఒక వెలుగో మనిషిని తన ఒడిలోకి ప్రేమగా తీసుకుంటుంది అని రూఢీగా చెప్పలేరెవరూ, ఇంతవరకూ చెప్పలేదు ఎవరూ, నాకూ తెలియలేదు చివరివరకూ అని ఒప్పుకున్న నిజాయితీ ఉన్న తాత్త్వికుడు కాఫ్కా. "అవతలకు మార్గం ఉంది, కానీ అక్కడ గమ్యం లేదు" కాఫ్కా వాక్యం.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జత రాష్ట్రానికి అరిష్టం

### - వాసుపల్లి ఆధ్వర్యంలో అల్లిపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ పాపాన జత కట్టారో అప్పటి నుండి రాష్ట్రానికి అరిష్టం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ 33వ వార్డ్ అల్లిపురం వెంకటేశ్వర మెట్ట, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వాసుపల్లి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, గుడి బయట కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ప్రతి ఇంటికి కొబ్బరికాయ పూజ సామాగ్రిని ప్రజలకు అందజేసి రాష్ట్రానికి పట్టిన అరిష్టం పోవాలని శ్రీ వెంకటేశ్వర స్వామికి శాంతి పూజలు చేయాలని కోరారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన తప్పులు, పాపాలకు రాష్ట్రంలో ఎటువంటి నష్టం జరగకుండా వెంకటేశ్వర స్వామికి పూజలు చేయమని, ఇంటింటికి వెళ్లి కొబ్బరికాయలు అందజేశామన్నారు. కూటమి నేతలు తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చేసిన ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన సిబిఐ చార్జీషీట్లో స్పష్టం చేయడం జరిగిన ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భయం, భక్తి లేకుండా దేవున్ని రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు.

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు అంటే కోట్లాదిమంది భక్తులు పవిత్రంగా భావిస్తారని అయోధ్య రామాలయానికి 20 కోట్ల లడ్డూలు పంపితే, నకిలీ లడ్డులు పంపించారని పవన్ కళ్యాణ్ దైవత్వంపై మచ్చ వేశారని దుయ్యబట్టారు. దేవదేవునిపై లేనిపోని మచ్చ వేయడం 100 సంవత్సరాల దేశ చరిత్రలో ఇదే ప్రథమం అని తెలిపారు. చేసిన తప్పుకు పశ్చాత్తాప పడుతూ ఒప్పుకోకుండా పవన్ కళ్యాణ్ ఇంకా రంకెలు వేస్తున్నారన్నారు. వీరి అరిష్టము వలన అలిపిరి, సింహాచలం, కాశీబుగ్గ దేవాలయాల్లో ప్రమాదాలు జరిగి భక్తులు మరణిస్తున్న ఘటనలు చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత, అన్యాయం జరిగితే ప్రశ్నించే బాధ్యత మాపై ఉందని స్పష్టం చేశారు. గీతం యూనివర్సిటీ 54 ఎకరాల భూమి దౌర్జన్యం చేసి అక్రమంగా కబ్జా చేయగా, రెగ్యులైజేషన్ చేయడం చట్ట విరుద్ధమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సెంటు భూమి చొప్పున ఇస్తామని ఇప్పటికే ప్రకటించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్నా జానకిరామ్, దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిలో రారాజు ఎన్టీఆర్ భరోసా పథకం : విశాఖ టీడీపీ అధ్యక్షుడు పట్టాభిరాం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలోకెల్లా వృద్ధుల జీవితాల్లో ఆనందం నింపుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకం రారాజు వంటిదని విశాఖ పట్నం జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. శనివారం నగరంలోని జీవీఎంసీ 45వ వార్డు చిట్టిబాబు కాలనీలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు సామా జిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల న్నింటిలోకి జీవిత చరమాం కంలో ఉన్న వృద్ధుల జీవితాల్లో ఆనందం నింపుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకం రారాజు వంటిదన్నారు. పెన్షన్లు తీసుకునేటప్పుడు వృద్ధుల మోములో కనిపిస్తున్న ఆనందం , సంతృప్తి వెలకట్టలేని వన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత సమర్ధ వంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వృద్ధులంతా నిండు మనసుతో దీవిస్తున్నారన్నారు.



వారి దీవెనలతో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనోక్, టీడీపీ మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పైలా ముత్యాల నాయుడు, 45వ వార్డు టీడీపి అధ్యక్షుడు భరణికాన రాజు, రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భవనాల క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలో అనధికారికంగా, అనుమతి లేకుండా నిర్మించిన భవనాలకు, అనుమతి పొందిన విరుద్ధంగా నిర్మించిన భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం భవనాల క్రమబద్ధీకరణ పథకం-2025ను G.O.Ms.No. 225, MA&UD, తేదీ 12-11-2025 ద్వారా అమలులోకి తీసుకు వచ్చిందని, ఈ అవకాశాన్ని భవన యజమానుదారులు వారి భవనాల క్రమబద్ధీకరణకు లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా లేదా ఇప్పుడు ప్రత్యేకించి భవన యజమానుదారులు నేరుగా ద్వారా పోర్టల్ (bps.ap.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకునే సదవకాశాన్ని ఆఖరు తేదీ అయిన మార్చి 11 లోగా దరఖాస్తు చేసుకొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్‌రావు పత్రిక ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. ఈ పథకం 01-01-1985 తర్వాత మరియు 31-08-2025కు ముందు నిర్మించబడిన భవనాలకు వర్తిస్తుందని, ఇది అన్ని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర్ పంచాయతీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామ పంచాయతీలు (APCRDA రాజధాని ప్రాంతం మినహా) మరియు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) పరిధిలో అమలులో ఉంటుందన్నారు. అలాగే నగర ప్రజలు లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్ (LTP) ద్వారా లేదా నేరుగా BPS పోర్టల్ (bps.ap.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. పెనాల్టీ రుసుము వివరాల కొరకు ఆన్లైన్ పోర్టల్‌లోని Charges Calculator ద్వారా గాని లేదా మీ సచివాలయ వార్డ్ ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీ (WPRS)ను సంప్రదించాలని ఆయన తెలిపారు. మీ యొక్క దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా కనీస రుసుము రూ.10,000/- చెల్లించి సమర్పించాలని, దరఖాస్తు సమర్పించు



సమయంలో భవన ప్లాను వివరాలు అందుబాటులో లేనిచో తరువాత జతపరిచే వెసులుబాటు ఉందన్నారు. BPS-2025 లో దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేదీ:11-03-2026. అర్హులైన భవన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని చీఫ్ సిటీ ప్లానర్ నగర ప్రజలకు తెలియజేశారు.

# జిందాల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజా అవగాహన

### - అధికారుల సమక్షంలో ప్రజలకు అవగాహన




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం అనూరు గ్రామంలో "జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్" ఏర్పాటు పై ప్రజా అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్దాపురం ఆర్డీవో కే శ్రీ రమణీ, పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు, తహసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సిఐ విజయ ప్రకాష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే ఆనూరు గ్రామ పరిసర ప్రాంతాల్లోని ఐదు గ్రామాలకు చెందిన యువత, విద్యావంతులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ వలన కలిగే అనర్థాలపై ప్రజలకు ఉన్న అనుమానాలను అధికారులు యాజమాన్యం ఎదుట ఉంచారు. ప్లాంట్ నిర్వహణ వలన ప్రజలకు గాని పర్యావరణానికి గాని ఎలాంటి హాని ఉండదని సాంకేతిక పరమైన వివరణ కావాలన్నారు. అలాగే తొలుత పరిసర గ్రామాల్లో ఉన్న టెక్నికల్‌గా విద్యావంతులైన యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన తరువాతే అవసరమైన ఉద్యోగులను బయట రాష్ట్రాల నుంచి రప్పించాలని షరతులు విధించారు. అలాగే పరిశ్రమ నుంచి ఖర్చు చేసే సిఆర్ఎస్ నిధులు వినియోగంపై ఎప్పటికప్పుడు గ్రామ నాయకులకు సమాచారం అందించాలన్నారు. ప్రజలకు గ్రామానికి నష్టం వాటిల్లేలా పరిశ్రమ కార్యకలాపాలు ఉంటే వెంటనే అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఇంకా పలు నిబంధనలను గ్రామ ప్రజల పక్షంగా ఆర్డీవో శ్రీరమణి, రెవిన్యూ అధికారులు యాజమాన్యానికి పలు సూచనలు అందించారు. కాగా పరిశ్రమ ఏర్పాటు చెత్త నుండి విద్యుత్ తయారు చేసే విధానాలను, భూగర్భ జలాలు దెబ్బతినకుండా చేపట్టే ట్రీట్మెంట్ ప్లాంట్లు, గ్రామాలకు ఉపయోగపడే ఇతర వివరాలను జిందాల్ కంపెనీ ఏపీ ప్రాజెక్టు చైర్మన్ ఎం వి చారీ అధికారులకు, ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఆనూరు పరిసర గ్రామాలకు చెందిన నాయకులు, విద్యావంతులు, యువత పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపునకు శాస్త్ర ప్రదర్శనలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, సామర్లకోటలోని విద్యార్థులకు శాస్త్ర ప్రదర్శన చేపడుతున్నట్టు వివేకానంద పాఠశాల డీన్ వికాశ అన్నారు. పాఠశాల విద్యార్థులకు రెండు రోజులు శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)ను ఘనంగా నిర్వహించారు. ఈ శాస్త్ర ప్రదర్శనలో ఎల్కేజీ నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 150కి పైగా శాస్త్ర ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. పాఠ్యపుస్తకాలలోని భావనలను ఎంపిక చేసుకుని, వాటి సిద్ధాంతాత్మక (థియరీ) అంశాలకు అనువర్తనాన్ని చూపించే మోడళ్లను రూపొందించిన నమూనాలు, ప్రయోగాల ద్వారా వివిధ శాస్త్రీయ సూత్రాలను సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. ముఖ్యంగా స్మార్ట్ డస్ట్బిన్, హైడ్రాలిక్ ప్రెస్, హైడ్రాలిక్ లిఫ్ట్, త్రికోణమితి (ట్రిగోనోమెటరీ) గణిత వర్కింగ్ మోడల్, పారదర్శక, అర్ధపారదర్శక, అపారదర్శక పదార్థాలు (ట్రాన్స్‌పేరెంట్, ట్రాన్సలుసెంట్, ఓపెక్యూ మెటీరియల్స్), (నేచరల్ ఫైబ్రస్ మరియు సింతటిక్ ఫైబ్రస్), ఎలక్ట్రికల్ జనరేటర్, జీర్ణవ్యవస్థ వర్కింగ్ మోడల్, ఆరోగ్యకరమైన ఆహారం మరియు జంక్ ఫుడ్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, ఆరోగ్యం, నీటి సంరక్షణ, ఆధునిక సాంకేతిక విజ్ఞానం వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులైన ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమం ద్వారా సృజనా త్మకత, ఆలోచనా శక్తి, పరిశీలనా దృష్టి, శాస్త్రీయ ఆసక్తి మరింత పెంపొందించిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ శాస్త్ర ప్రదర్శనను పాఠశాల అకాడ మిక్ డీన్ సిహెచ్ వికాషా, హైస్కూల్ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంఛార్జి యువి రత్నం, ఉపాధ్యాయులు సమన్వయంతో నిర్వహించారు. ఈ ప్రదర్శనలు సందర్శించిన తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

# ముసి ముసి నవ్వులతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఫరియా అబ్దుల్లా!



ఏ హీరోయిన్ అయినా సరే ఒక మంచి పాత్ర దొరికితే ఆ పాత్రకు తగ్గ కంటెంట్ పడింది అంటే.. ఇక తమ టాలెంట్‌తో రెచ్చిపోతారు అనడంలో సందేహం లేదు. ఇప్పటికే ఎంతోమంది అలా మంచి మంచి పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకొని ఇప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఒకప్పుడు తన గ్లామర్‌తో అందాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన చిట్టి అలియాస్ ఫరియా అబ్దుల్లాకు ఇప్పుడు సరైన క్యారెక్టర్ లభించింది అనే వార్తలు వినిపిస్తున్నాయి. జాతి రత్నాలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈమె తన నటన కంటే కూడా తన హైట్‌తోనే అందరి దృష్టిలో పడింది. ముఖ్యంగా ప్రభాస్, మహేష్ బాబులాంటి హీరోలు అయితేనే ఈమెకు సెట్ అవుతారనే కామెంట్లు కూడా వ్యక్తమయ్యాయి. దీనికి తోడు ఇటీవల విశ్వక్ సేన్ కూడా సిజి ఇంకా డెవలప్ అయితే ఆమెతో సినిమా చేస్తానని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అలాంటి ఫరియా అబ్దుల్లా తనకంటూ ఒక ఇమేజ్ దక్కించుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసింది. అయితే అందుకు తగ్గట్టుగా అవకాశాలైతే రాలేదు. ముఖ్యంగా కొన్ని సినిమాలలో స్పెషల్ సాంగ్స్ కూడా చేసి ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా. కానీ ఎట్టకేలకు ఆమె కష్టాన్ని దర్శక నిర్మాతలు గమనించినట్టు ఉన్నారు. అందుకే ఆమెకు తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు సినిమాలో స్పెషల్ రోల్ ఇచ్చి ఆమె నటనను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పాలి. ఇందులో తొలిసారి పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటించడమే కాకుండా తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించబోతోంది అంటూ మేకర్స్ స్పష్టం చేశారు. ఎప్పుడు చిట్టిపొట్టి బట్టలతో గ్లామర్ టచ్ ఇస్తూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న చిట్టి.. ఈ సినిమాలో లంగా ఓణీతోనే కాదు తన నటనతో కూడా మెప్పిస్తానని చెబుతోంది మరి భగవంతుడు సినిమా చిట్టికి ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి. ఇందులో ఉండగా మరొకవైపు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఫుల్ బిజీ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా చీర కట్టుకొని చేతిలో గులాబీ పట్టుకొని ముసి ముసి నవ్వులతో ఫాలోవర్స్ హృదయాలను దోచుకుంటుంది. బ్లూ అండ్ ఆరెంజ్ కాంబినేషన్లో ఉన్న ప్లెయిన్ శారీ కట్టుకున్న ఫరియా అబ్దుల్లా కాటుక కళ్ళతో అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఫరియా అబ్దుల్లా షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి భగవంతుడు సినిమాతో ప్రేక్షకులను తన వినూత్నమైన నటనతో అలరించడానికి సిద్ధమవుతున్న ఈమె ఈ సినిమాతో సక్సెస్ అందుకొని మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# మెగాస్టార్ మూవీలో సూపర్ స్టార్.. ఏంటీ మ్యాటర్!



మెగాస్టార్ చిరంజీవి సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రియులు ఎప్పుడూ వెయిట్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు మాస్ డైరెక్టర్ బాబీ కొల్లితో ఆయన మళ్లీ చేతులు కలపడంతో చిరు కొత్త ప్రాజెక్ట్‌పై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన వాల్తేరు వీరయ్య బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని.. మెగాస్టార్ కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు అదే సక్సెస్ కాంబో రిపీట్ అవుతుండటంతో మెగా 158 ప్రాజెక్టు కోసం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బంగాల్ బ్యాక్ డ్రాప్ లో సాగే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాగా సినిమా తెరకెక్కుతోందని సమాచారం. మాస్, ఎమోషన్, యాక్షన్ అంశాలతో కథను బాబీ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఫ్యాన్స్ కోరుకునే మాస్ అవతార్‌లో చిరును చూపించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట.అయితే ఆ సినిమాలో మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ యాక్ట్ చేస్తున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఆ మధ్య.. ఆయనను మేకర్స్ సంప్రదించారని, కానీ రెమ్యూనరేషన్ విషయంలో డీల్ కుదరలేదని టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు మోహన్ లాల్.. బాబీ– చిరు మూవీలోకి తీసుకున్నారని తెలుస్తోంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఆయన కనిపించనున్నట్లు సమచారం. సినిమాలో మోహన్ లాల్‌ది కేవలం గెస్ట్ రోల్ కాకుండా.. కథను కీలక మలుపు తిప్పే పాత్రగా ఉండబోతుందని వినికిడి. అయితే చిరంజీవి, మోహన్ లాల్ వంటి ఇద్దరు దిగ్గజ నటులు ఒకే ఫ్రేమ్‌లో స్క్రీన్‌పై కనిపిస్తే ప్రేక్షకులకు అది నిజంగా ఫుల్ మీల్స్ లాంటి అనుభూతినే ఇస్తుంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు హై– వోల్టేజ్ యాక్షన్‌తో పాటు భావోద్వేగాలతో ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో హీరోయిన్‌గా సీనియర్ బ్యూటీ ప్రియమణిని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో చిరంజీవి సరసన ఆమె నటించకపోవడంతో ఆ కాంబినేషన్ కొత్తగా అనిపించనుంది. కథలో ఆమె పాత్రకు కూడా మంచి ప్రాధాన్యత ఉండబోతుందని, కీలక మలుపులకు కారణమయ్యేలా రోల్‌ను డిజైన్ చేశారని సమాచారం. మూవీకి కాకా అనే మాస్ టైటిల్‌ను పెట్టాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే బాబీ సినిమాలకు క్యాచీ టైటిల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయన్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్ తో కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్ నిర్మిస్తున్న ఆ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 2027 సంక్రాంతి కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారట. తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందని అంచనా. మరి మెగాస్టార్, మోహన్ లాల్ కాంబినేషన్.. ఏ రేంజ్‌లో సందడి చేయనుందో వేచి చూడాలి.

# వెరైటీ డ్రెస్‌లో ఆకట్టుకుంటున్న మృణాల్!




సినీ సెలబ్రిటీలు నిత్యం అందంతో, గ్లామర్‌తో ఆకట్టుకోవడమే కాకుండా ట్రెండీ అవుట్ ఫిట్‌తో కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా వెరైటీ డ్రెస్సులతో ఫ్యాషన్ ప్రియులను అలరిస్తున్నారు. భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అటు ఫాలోవర్స్‌గా మార్చుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. తాజాగా ఆరెంజ్ కలర్ అవుట్ ఫిట్ ధరించిన ఈమె ఇది కాస్త వెరైటీగా ఉండడంతో దీనికి ఆమె క్యాప్షన్ కూడా జోడించింది. ఇది వెరైటీ డ్రెస్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. మొత్తానికి అయితే తన వెరైటీ డ్రెస్‌తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇకపోతే ఫ్యాషన్ ప్రియులను ఈ డ్రెస్ బాగా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. వెరైటీ ఇండియా డిజైన్ చేసిన ఈ అవుట్ ఫిట్ మృణాల్ అందాన్ని రెట్టింపు చేసింది అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ధరించిన ఈ ఔట్ఫిట్ అందరిని ఆకట్టుకుంటుంది.

ఇది చూసిన అభిమానులు ఫ్యాషన్ సెన్స్‌కి కేరాఫ్ అడ్రస్ అంటూ కామెంట్లు చేస్తుంటే.. మరి కొంతమంది మృణాల్ ఎప్పటికప్పుడు తన అందంతో అలరి స్తోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.. హిందీ సీరియల్ ద్వారా 2012లోనే నటన రంగ ప్రవేశం చేసిన మృణాల్ ఠాగూర్ 2014లో మరాఠీ సినిమా ద్వారా నటిగా సినీ రంగంలోకి ప్రవేశించింది. ఈ సినిమా తర్వాత మరాఠీతో పాటు హిందీలో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈమె తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో సీతారామం సినిమా చేసి మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో సీత క్యారెక్టర్‌లో కట్టు బొట్టుతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. ఒక్క సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఈమెను సొంతింటి ఆడపడుచులా ఓన్ చేసుకున్నారు అనడంలో సందేహం లేదు. లవ్ సోనియా, బట్ల హౌస్, ఘోస్ట్ స్టోరీస్, తుఫాన్, ధమాకా, జెర్సీ వంటి హిందీ చిత్రాలలో నటించిన ఈమె.. తెలుగులో సీతారామం సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. వాస్తవానికి ఇందులో మొదటి శృతిహాసన్ హీరోయిన్గా ఛాన్స్ కొట్టేసింది. కానీ కొంత షూటింగ్ పూర్తి అయ్యాక చిత్ర బృందంతో విభేదాలు ఏర్పడడం వల్లే ఆమె సినిమా నుంచి తప్పుకుంది.

ఆ తర్వాత మృణాల్ ఠాగూర్‌ను పరిచయం చేస్తూ ఒక వీడియోని కూడా రిలీజ్ చేశారు మేకర్స్. ఇక ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపు కుంటున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలా ఒకవైపు తెలుగు చిత్రాలలో అవకాశం అందుకుంటున్న ఈమె మరొకవైపు హిందీలో కూడా బిజీగా మారినట్లు సమాచారం. ఇంకొకవైపు ఇలా సోషల్ మీడియా వేదికగా ట్రెండీ ఔట్ ఫిట్‌తో ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది.

# పుకార్లకు చెక్.. పెళ్లి లేదు కానీ





రష్మిక మందన్న – విజయ్ దేవరకొండ.. సినీ సెలబ్రిటీలుగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న వీరు.. తమ సినిమాలతో ఎలా అయితే పాపులారిటీ సంపాదించుకుంటున్నారో.. అంతకుమించి వ్యక్తిగత కారణాల వల్ల క్రేజ్ సొంతం చేసుకున్నారు. గీతాగోవిందం అనే సినిమాతో తొలిసారి ఈ జంట కాంబినేషన్ గా వెండితెరకు పరిచయమైంది. 2018లో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడమే కాకుండా ఈ జంట ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీకి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా ఏర్పడింది..ఇక అప్పటినుంచి వీరిద్దరూ ప్రేమలో పడ్డారు అనే వార్తలు వినిపించాయి..దీనికి తోడు మళ్ళీ వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన చిత్రం డియర్ కామ్రేడ్. 2019లో వచ్చిన ఈ సినిమా కూడా పరవాలేదు అనిపించుకుంది. ఈ సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమ మరింత బలపడిందని.. ఇద్దరూ డేటింగ్ చేసుకుంటున్నారని వార్తలు వినిపించాయి. దీనికి తోడు ఇద్దరు కలిసి వెకేషన్‌లకి వెళ్లడం.. ఒకరి కుటుంబ సభ్యులతో మరొకరు కనిపించడం ఇలా ఎన్నో జరిగిపోయాయి. పైగా వీరిద్దరూ రహస్యంగా తమ ప్రేమ బంధాన్ని కొనసాగించారు కానీ అభిమానులు మాత్రం ఊరుకుంటారా.. వీరి రహస్య ప్రయాణాలను బయటపెడుతూ ఎప్పటికప్పుడు వీరిద్దరి మధ్య ఉన్న బంధం గురించి పుకార్లు సృష్టిస్తూనే ఉన్నారు. దీనికి తోడు గత ఎడాది వీళ్ళిద్దరూ రహస్యంగా ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఈ విషయంపై అధికారికంగా ప్రకటించకపోయిన వీరి చేతి వేళ్ళకున్న డైమండ్ ఉంగరాలు వీరికి నిశ్చితార్థం జరిగిందనే విషయాన్ని స్పష్టం చేశాయి.. ఇక త్వరలోనే పెళ్లి అంటూ గతంలో వార్తలు వినిపించాయి. అయితే దీనిపై స్పందించిన రష్మిక గత నాలుగేళ్లుగా ఇలాంటి పుకార్లు ఎదుర్కొంటున్నాను. తప్పకుండా సమయం వచ్చినప్పుడు అన్ని తెలియజేస్తాను అంటూ తెలిపింది. దీంతో రష్మిక తన పెళ్లి గురించి చెబుతుందా లేక మరేదైనా చెబుతుందా అని అయోమయంలో పడ్డారు అభిమానులు. అయితే కొన్ని రోజుల క్రితం సడన్‌గా ఫ్లవర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడైన శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో సంచలనం సృష్టించాయి. విజయ్ రష్మిక జంటకు శుభాకాంక్షలు చెబుతూ వారి పెళ్లికి తమ తరఫున అత్యంత నాణ్యమైన డచ్ గులాబీలు పంపిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాదు ఈ ఫ్లవర్స్ వారి వేడుకను మరింత అందంగా మారుస్తాయని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పడంతో ఇక నిజంగానే వీరి పెళ్లి ఫిక్స్ అయ్యింది అంటూ అభిమానులు ఒక నిర్ధారణకు వచ్చేసారు. దీనికి తోడు ఫిబ్రవరి 2వ తేదీన ఉదయపూర్‌లో వీరి వివాహం జరగబోతోంది. అందుకు సంబంధించి, వివాహ వేడుక సిద్ధమవుతోంది అంటూ ఒక వీడియో కూడా సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. పైగా ఈరోజు ఫిబ్రవరి 2.. ఇక ఇటీవల వచ్చిన వీడియోని బట్టి చూస్తే ఈ రోజు వివాహం జరగనట్టు తెలుస్తోంది. దీనిపై రష్మిక కూడా స్పందించింది. ఒకరకంగా చెప్పాలి అంటే ఫిబ్రవరి 2న వివాహం అంటూ వచ్చిన పుకార్లకు రష్మిక చెక్ పెట్టింది. మరోవైపు గత రెండు నెలలుగా ఫిబ్రవరి 26న వీరి వివాహం జరగబోతోంది అంటూ వార్తలు వినిపిస్తున్నాయి.. మొత్తానికైతే ఫిబ్రవరి 2న వివాహం అంటూ వచ్చిన వార్తలలో నిజం లేదు కానీ ఒకవేళ ఫిబ్రవరి 26న వీరి వివాహం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.. మరి దీనిపై ఈ జంట స్వయంగా ప్రకటిస్తారా లేక 26న వివాహం చేసుకోబోతున్నారా అన్న విషయం తెలియాలి అంటే ఈ రెండింటిలో ఏదో ఒకటి జరిగే వరకు ఎదురు చూడక తప్పదు.



# పెన్షన్లు పంపిణీ చేసిన గంటా

**మధురవాడ, (రాజధాని వార్తలు):** జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని లక్ష్మీవానిపాలెంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 63 లక్షల మందికి ప్రతినెల రూ.2,800 కోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నామని చెప్పారు. కొత్తగా ఈ నెలలో 8 వేల మందికి స్పౌజ్ పెన్షన్లు కింద రూ.3 కోట్లు విడుదల చేశామన్నారు. పెన్షన్ల సహా అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని వెల్లడించారు. జోనల్ కమిషనర్ వి. అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, దాసరి శ్రీనివాస్, యార్లగడ్డ జీవన్ కుమార్, మన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, మామిడి దుర్గారావు, పోతిన ప్రసాద్, కె.అచ్యుతరావు, సంతోష్ నాయుడు, కృష్ణయ్య, పి. నాగేశ్వరరావు, వరప్రసాద్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందమే కూటమి సర్కార్ లక్ష్యం

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** పేద ప్రజల కళ్ళల్లో ఆనం దమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన సాగు తుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో భీమిలి జోన్ 3వ డివిజన్లో ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమం లో గంటా నూకరాజు పాల్గొన్నారు. నేరళ్లవలస కోలనీ, బోయ వీధి, ఎగువపేట, రెల్లివీధి ఏరియాలో పాల్గొని లబ్ధిదారులకు ఫించన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజలు ఆనందంలో ఉన్నారని ఆర్థిక భరోసా వచ్చిందని, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు రక్షణ కవచకుండలుగా ఏర్పడ్డాయని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు ఎంత భయాందోళనకు గురయ్యారో ఇప్పుడు అంత స్వేచ్ఛగా జీవిస్తున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో



రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్రంలో ఎంత ఆర్థిక లోటు ఉన్నా పేదలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పాలన సాగుతుందని, త్వరలో జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేస్తామని ఐటి శాఖమంత్రి నారా లోకేష్ ప్రకటన చేశారని నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మారోజు సంజీవ్ కుమార్, అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, రేగాని శంకర్, సచివాలయం సిబ్బందితో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సత్య కళాశాలలో గ్రూప్-2లో విజయం సాధించిన సత్యవతి

## -ఎక్సైజ్ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా నియామకం అయిన సందర్భంగా అభినందన



**విజయనగరం, (రాజధాని వార్తలు):** అత్యంత గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి సత్యవతి రాష్ట్ర స్థాయి గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించి ఎక్సైజ్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం పొందడం గర్వకారణమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా సత్య కళాశాలలో అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం. శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, నాయుడు ఎగ్జామ్ వారియర్స్ ఫౌండర్ సి.నాయుడు, అధ్యాపకులు మరియు విద్యార్థులు హాజరై సత్యవతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శశి భూషణ రావు మాట్లాడుతూ, "అత్యంత వెనుకబడిన ప్రాంతం నుంచి వచ్చి కఠినమైన గ్రూప్-2 పరీక్షలో విజయం సాధించడం సత్యవతి కృషికి, పట్టుదలకు నిదర్శనం. ఆమె విజయం గ్రామీణ యువతకు ఆదర్శం" అని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "సత్యవతి సాధించిన విజయం వెనుక నిరంతర సాధనతో పాటు సరైన మార్గదర్శనం ఉందని, ముఖ్యంగా నాయుడు ఎగ్జామ్ వారియర్స్ యూట్యూబ్ ఛానెల్ వ్యవస్థాపకులు నాయుడు మార్గదర్శనం ఆమెకు ఎంతో ఉపయోగపడిందని" తెలిపారు. ఇలాంటి విజయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. ఈ సందర్భంగా నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ఆన్‌లైన్ మార్గదర్శనం ఎంతో మంది గ్రామీణ విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తున్నదని వక్తలు కొనియాడారు. సత్కార కార్యక్రమంలో మాట్లాడిన సత్యవతి "దూర ప్రాంతం నుంచి వచ్చినప్పటికీ కలలను వదలకుండా కృషి చేస్తే విజయం తప్పక వస్తుంది. నా విజయంలో నా కుటుంబం, అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం మరియు నాయుడు ఎగ్జామ్ వారియర్స్ యూట్యూబ్ ఛానల్ వ్యవస్థాపకుడు నాయుడు ఇచ్చిన సరైన మార్గదర్శనం కీలక పాత్ర పోషించాయి" అని భావోద్వేగంగా చెప్పారు. తనలాంటి విద్యార్థులు నిరాశ చెందకుండా లక్ష్యాన్ని నమ్ముకొని కష్టపడాలని ఆమె సూచించారు. ఈ అభినందన సభ చివర్లో అధ్యాపకులు, విద్యార్థులు సత్యవతికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్ సేవలు ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.

# క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్

**బొండపల్లి/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** క్రమశిక్షణ గల జీవితం మిమ్మల్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు దోహద పడుతుందని స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ్ రాజ్ కుమార్ అన్నారు. అబ్జర్వేషన్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ఓంపల్లి గ్రామంలోని గల బ్రైట్ ఫ్యూచర్ ట్రస్ట్‌లో గల అనాధ పిల్లలను ఆయన పరామర్శించి, ప్రేరణాత్మకమైన సందేశం ఇచ్చారు. ఉన్నత విద్యావంతులుగా ఎదుగుతూ క్రమశిక్షణగా మెలగాలన్నారు. క్రమశిక్షణ ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. మంచి ఉద్యోగాలు సాధించే విధంగా కృషి



చేయాలని, తద్వారా సమాజంలో మెరుగైన జీవనం మీ సొంతమవుతుందన్నారు.

# వెంకటేశ్వరా....చంద్రబాబుకి సద్బుద్ధిని ఇవ్వు స్వామి

## - మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య - వైకాపా నేతల పూజలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వెంకటేశ్వర స్వామి సద్బుద్ధిని ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో వైకాపా నాయకులు శనివారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయం బయట 108 కొబ్బరికాయలు కొట్టి వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొత్స విలేకరులతో మాట్లాడుతూ, తిరుపతి లడ్డును రాజకీయం చేసి లబ్ధి పొందాలని చూసిన కూటమి ప్రభుత్వానికి సరైన గుణపాఠం ఎదురైంది అన్నారు. తిరుపతి లడ్డులో ఎటువంటి కల్తీ జరగలేదని సి.బి.ఐ కోర్టుకు నివేదిక సమర్పించిన కూటమి నాయకులు ప్రజలను తప్పు దోవ పట్టించే మాటలు ఆడుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల సురేష్ కరణం ఆదినారాయణ జడ్పిటిసి గార తవుడు మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు, దత్తి రాజేరు మాజీ ఎంపీపీ కంది తిరుపతినాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్, బెల్లాన త్రినాధరావు, బొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొద్దల చిన్నమనాయుడు, గజపతి నగరం వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, గజపతినగరం మండల నాయ కులు కర్రి నానాజీ, కర్రీ రామనాయుడు, కనకల సుబ్రహ్మణ్యం, పైడపునాయుడు, మహంతి రమణ, పల్లి రఘు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందజేస్తాం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని జిన్నాం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి పించను దారుడి ఇంటికి వెళ్లి తన చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పించనుదారులందరికీ తన చేతుల మీదుగా పంపిణీ చేయడం ఎంతో సంతోషాన్నిస్తుందని అన్నారు. ఒకరోజు ముందుగానే పేదలకు పెన్షన్లు అందించడం తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. పింఛనుదారులకి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పింఛన్ మొత్తాన్ని అందజేయడం జరిగిందన్నారు. పింఛన్ల ఎంపికపై ప్రతిపక్ష వైకాపా చేస్తున్న విమర్శలను ప్రజలు నమ్మవద్దన్నారు. తిరుపతి లడ్డు కల్తీ జరిగిందంటూ సిట్ అధికారులు నివేదిక ఇచ్చిన, ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు వైకాపా నేతలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో



మాజీ మంత్రి, జనసేన పిఎసి సభ్యురాలు పడాల అరుణ, మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి భాస్కరరావు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మర్రాపు సురేష్, అధికారులు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ శిబిరాలు



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ పి.అప్పలకృష్ణ కోరారు. శనివారం స్థానిక పోస్టల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు వివేకానంద పాఠశాలలో ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు అప్పల కృష్ణ తెలిపారు. ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింక్, చిరునామా మార్పు, ఫోటో నవీకరణ,పుట్టిన తేదీ మార్పు, కొత్తగా ఆధార్ చేయుట వంటి సేవలను అందుబాటులో ఉంచుతున్నట్లు, దీనిని సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# వైద్యులకు ఫౌండేషన్ పదవ వార్షికోత్సవ పురస్కారాలు అందజేసిన సాయికుమార్

## - సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన వైద్యులు - భవిష్యత్తులో మరిన్ని సేవలను అందజేయాలని ఫౌండేషన్‌కు సూచించిన వైద్యులు







**గజపతినగరం, (రాజధాని వార్తలు):** సహాయస్ఫూర్తి ఫౌండేషన్ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ 10వ వార్షికోత్సవం జనవరి 11వ తేదీన విజయనగరం పట్టణంలోని మోసానిక్ టెంపుల్‌లో జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా గజపతినగరం పట్టణం నుంచి, విజయనగరం జిల్లా నుంచి, రాష్ట్రంలోనూ వివిధ రంగాలలో సేవలందించిన ప్రముఖులను ఫౌండేషన్ సత్కరించింది. అదేవిధంగా గజపతినగరం పట్టణంలోని పలువురు వైద్యులను కూడా వారి రంగాలలో వారు చేసిన విశిష్ట సేవలకు గాను సన్మానించ తలపెట్టింది. కానీ వృత్తిపరంగా సమయాభావం, అనివార్య కారణాలు వలన కొంతమంది వైద్యులు వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. వార్షికోత్సవానికి హాజరు కాలేకపోయిన ఆ ప్రముఖ పట్టణ వైద్యులైన కృష్ణారావు, అజయ్ కుమార్, సతీష్ కుమార్, రాజశేఖర్ తదితరులను శుక్రవారం నాడు ఫౌండేషన్ అధ్యక్షులు సాయికుమార్ ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతిరావు, నాగేశ్వరరావు, అభిహాసన్, కవిత, జతిన్, జ్ఞాపిక, మౌనిక పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

## - క్షేత్రస్థాయిలో పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేసారు. శనివారం విజయనగరం పట్టణంలోని స్థానిక కంటోన్మెంట్ ప్రాంతం, బొగ్గుల దిబ్బ పరిసరాల్లో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్ర మంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్వయంగా లబ్ధిదా రుల వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అందులో భాగంగా దివ్యాంగురాలైన ఒక బాలిక నివాసానికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందజేశారు. అలాగే దీర్ఘకాలంగా మంచానికే పరిమితమైన ఒక వృద్ధురాలి ఇంటికి వెళ్లి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కుని పెన్షన్ పంపిణీ చేశారు. ప్రభుత్వ సహాయం అవసరమైన ప్రతి అర్హునికి లభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తిరుగు ప్రయాణంలో అక్కడే ఉన్న ఒక చిన్న రోడ్డు పక్క హోటల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. హోటల్ నిర్వాహకులతో మాట్లాడుతూ వారి జీవనోపాధి, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు.

ప్రజలకు సేవలందించే చిన్న వ్యాపారులకు ప్రభుత్వ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అప్పల రాజు, డిఆర్డిఏ సిబ్బంది, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ అనురాధ





**అమలాపురం, (రాజధాని వార్తలు):** అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురిని వైఎస్ ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం (జోన్ 2) వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ ఎంపీ చింతా అనురాధ శనివారం పరామర్శించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్ప లగుప్తం మండలం ఉప్పలగుప్తం పంచాయితీ పరిధి లోని పాపాయి చెరువుకు చెందిన పండు రాజు, దాసి త్రిమూర్తులు కిడ్నీ సమస్యలతో బాధపడు చుండగా ఇరువురిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అలాగే బడుగు వారి పేటకు చెందిన పోతిమూడి నరేష్, మాకే వెంకన్న బాబులు అనారోగ్యంతో బాధపడుచుండగా వారిరు వురి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. కాలు ఫ్యాక్చై అనారోగ్యంతో బాధపడు తున్న ఎస్ యానం గ్రామానికి చెందిన లంకె చిరంజీవి భార్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎస్ యానం గ్రామానికి చెందిన పెయ్యల శ్రీనుబాబు మరణించగా శ్రీను బాబు చిత్రపటం వద్ద నివాళు లర్పించి వారి కుటుం బ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అల్లవరం మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పులుసుగంటి శ్రీను మాతృమూర్తి లీలావతి మృతి చెందగా శ్రీను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గెడ్డం సంపతరావు, సత్యం కాపు, పెయ్యల రమణ, పండు చిరంజీవి, చిక్కం సీత రాముడు, నిమ్మకాయల దుర్గారావు, రేవు ప్రసాదరావు, గెడ్డం సూరిబాబు, రవీంద్ర, గోడి నరేష్, రేవు దినేష్, గెడ్డం కిరణ్, లంకే చిరంజీవి, ముదే శ్రీను, అప్పారావు, బడుగు అబ్బులు, మోటూరి సత్యం కాపు, పొలమూరు వెంకన్న, విప్పర్తి సురేష్, చెల్లి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు బడ్జెట్లలో నిధులు కేటాయించండి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు సంబంధించి కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలో అవసర మైన మేరకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాలను తమ జాతీయ రాష్ట్ర కార్యవర్గాల ద్వారా కోరడం జరుగుతుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజె) ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణలు తెలిపారు. బడ్జెట్లు ప్రవేశపెట్టిన ప్రతిసారి తాము కేటాయింపులు కోసం వినతి పత్రాలు అంది స్తూనే ఉన్నామన్నారు. జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు ఆరోగ్య ఇన్సూ రెన్స్ ప్రమాద బీమా పెన్షన్ సదుపాయంలు కోసం బడ్జెట్లో నిధులు కేటాయింపులు జరపాలన్నారు. తమ జాతీయ రాష్ట్ర కార్యవర్గాల ద్వారా ఆయా ప్రతిపాదనలను ప్రభుత్వానికి వెంటనే నివేదిస్తామన్నారు. కేంద్రానికి జాతీయ జర్నలిస్టుల సంఘము (ఎన్ఏజె)తరఫున పాండే రాష్ట్రానికి తమ రాష్ట్ర కార్యవర్గం తరఫున తగు ప్రతిపాదనలు చేయనున్నట్లు వీరు చెప్పారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల బస్సు పాసుల కాలపరిమితి ముగిసినందున మరో నెల రోజులు పాటు రెన్యువల్ చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులను కోరినట్లు వివరించారు. శనివారం విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాం గణంలో ఉన్న ఏపీ ఎన్జీవో హోంలో పలువురు వర్కింగ్ జర్నలి స్టులకు వీరు చేతులు మీదుగా ఫెడరేషన్ (యూనియన్) గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నూతన అక్రిడేషన్లు జారీకి మరో 10 నుంచి 15 రోజులు సమయం పట్టే అవకాశం ఉందనీ కాబట్టి బస్సు పాసులు గడువు శనివారంతో ముగిసినందున మరో నెలరోజులు పొడిగిస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదనీ సమాచార శాఖ అధికారులకు తెలియజేయ డం జరిగిందన్నారు. ఈ విషయమై తగు నిర్ణయం తీసుకుం టామని అధికారులు హామీ ఇచ్చినట్లు వీరు చెప్పారు. పది రోజుల్లో అక్రిడేషన్లు జారీకి ఏర్పాట్లు చేస్తున్నామని కూడా సమా చార శాఖ అధికారులు తమకు తెలియజేయడం జరిగింది అన్నారు. తుది నిర్ణయం ఆ శాఖ డైరెక్టర్ నేడో .రేపో తీసుకునే అవకాశం ఉందని వీరు వివరించారు. అలాగే గతంలో మాదిరిగా రైల్వే పాసులు జారీ చేయాలని సంబంధిత అధికారు లను కోరి నట్లు చెప్పారు. తమ వినతిని కేంద్ర రైల్వే వర్గాలకు పంపుతామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. జర్నలిస్టులు రైల్వే పాసులు కోసం దశలవారీగా వినతి పత్రాలు అందజేస్తూనే ఉన్నామన్నారు. అయితే కేంద్రం పరిధిలో అంశం కాబట్టి జాప్యం జరుగుతూ వస్తుంది అన్నారు. జర్నలిస్టుల సంక్షే మానికి తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కింతాడ మదన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ ఉపాధ్యక్షులు బొబ్బర ప్రసాద్ పి.నగేష్‌బాబు రాజశేఖర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతిని ధులు పసుపురెడ్డి నర్సింగరావు లక్ష్మణ్, తదితర సభ్యులంతా పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు డ్రైవర్లకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలి



**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంటలో ప్రైవేట్ పాఠశాల బస్ డ్రైవర్ల సమావేశం.. ఈ సమావేశానికి ప్రైవేట్ పాఠశాలలలో పనిచేస్తున్న డ్రైవర్లు 50 మందికి పైగా సమావేశమయ్యారు. ఈ సమావేశం ఏఐటీయూసీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమితి నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతూ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేదని వేతనాలు కూడా చాలీచాలని జీతాలు అంటే 13 వేల రూపాయల నుండి 15 వేల రూపాయలు ఇస్తున్నారని, యూనిఫామ్ గానీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం గాని లేవని అనారోగ్యం ఇచ్చాను లేదా అత్యవసర ఏంటి కోసం కానీ లీవ్ పెడితే ఆల్టర్నేటివ్ డ్రైవర్ని కూడా డ్రైవర్లే ఏర్పాటు చేయాలని వాళ్లకు రోజుకి వేయగానే 1500 రూపాయలు కానీ ఇవ్వాలని, అది డ్రైవర్ల వేతనాలలోనే కట్ చేయడం చాలా దుర్మార్గమైన విషయం అని ఆయన అన్నారు. అలాగే వీరికి సొంత ఇల్లు లేక బాడుగ ఇళ్లలో జీవనం సాగిస్తున్నారని అలాగే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం మీరం దరికి ఇళ్ల జాగాలు ఇవ్వాలని ప్రైవేట్ స్కూలు యాజమాన్యం వీరందరికీ నాణ్యమైన యూనిఫామ్, షూలు, హెట్ సరఫరా చేయాలని ప్రతి ఆరు మాసాలకు ఒకసారి లేదా కనీసం ఏడాదికి ఒక్కసారైనా పాఠశాల యాజమాన్యం వైద్య పరీక్షలు నిర్వహించా లని, ఏ పాఠశాలలో బస్సు అయితే డ్రైవర్లు తోలుతున్నారో ఆ పాఠశాలలలో ఉచితంగా డ్రైవర్ పిల్లలకు ఉచిత విద్యను అంది వ్వాలని వీరి సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి అండగా ఉం టుందని, రానున్న కాలంలో జిల్లా రాష్ట్ర సంఘాలను ఏర్పాటు చేసి వీరికి ఉద్యోగ భద్రత వేతనాల పెంపు ఈఎస్ఐపిఎఫ్ సౌక ర్యం పాఠశాల యాజమాన్యం నాణ్యమైన యూని ఫామ్ అందించే విధంగా ఉచిత వైద్యం అందించే విధంగా వీరి పిల్లలకు పాఠశా లలలో నాణ్యమైన విద్యను ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి ఏఐటియుసి డ్రైవర్ల పక్షాన నిలుస్తుందని, పోరాటానికి శ్రీకారం చుడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో రేణిగుంట పార్టీ సెక్రటరీ వైయస్ మణి, కాళహస్తి ఏఐటి యుసి నియోజకవర్గ అధ్యక్షులు కార్తీక్, ముని, చంగల్ నాయుడు, గోపి, ప్రవీణ్, శేఖర్, కుమార్, బాబు, భాష, మధు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వరసిద్ధి వినాయక బస్సు డ్రైవర్ అసోసియేషన్‌ను ఏఐటీయూసీకి అనుబంధంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 11 మంది ఆఫీస్ బేరర్స్‌గా, 13 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి 50 మందికి పైగా డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్పైడర్ ఎలక్ట్రిక్‌లో 38 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం దివిలి గ్రామంలోని కిట్స్ కళాశాల విద్యార్థులు 38 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు స్పైడర్ ఎలక్ట్రిక్ ఇండియా కంపెనీ నుంచి వర్చువల్ ఇంట ర్వ్యూలు శనివారం నిర్వహించారు. ఈ ఇంట ర్వ్యూలో 189 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 38 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు కళాశాల చైర్మన్ బేతినిడి శ్రీనివా సరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కళాశాలలో మరిన్ని కంపెనీలు ముందుకు రానున్నం దున వాటిలో చేరేందుకు విద్యార్థులు సిద్ధపడి ఉండాలన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి గిరిధర్, ప్లేస్మెంట్ అధికారి మధులత, హెచ్ ఓ డిలు పాల్గొన్నారు.

# నడక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

## - రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి

**గూడూరు, (రాజధాని వార్తలు):** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేం దుకు నడక ఎంతో తోడ్పడుతుందని రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణంలో రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ సౌజన్యంతో 3 కే వాక్ కార్యక్రమాన్ని పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు జరిగింది. ఈ సందర్భంగారోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం నడక వల్ల ఆరోగ్యానికి ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి చాలా మంచిదని ప్రతి ఒక్కరూ నడవటం అలవాటు చేసుకోవాలని అన్నారు. గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసినం దుకు వారికి ధన్యవాదములు తెలియజేశారు. నారాయణ ఇంజనీ రింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ మాట్లా డుతూ రోటరీ వెస్ట్ క్లబ్ గూడూరు వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ప్రజలలో ఆరోగ్య మీద




అవగాహన కల్పించేందుకు 3కే వాక్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ రాఘవరెడ్డి, సభ్యులు శ్రీకంటి రామ్మోహన్రావు, గోపాల్ రెడ్డి, నాగులు, గిరిబాబు, వాసుగౌడ్, సనత్ కుమార్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, కోట కృష్ణ, సేగు శ్రీనివాసులు, పాదర్తి ప్రసాద్, ఎరమాక కృష్ణా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివ కుమార్, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విశ్వక్సేనారెడ్డి, డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, డాక్టర్ రాజేష్ రెడ్డి, ఏవో కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణలో తల్లులు అవగాహన కల్పించాలి



**గూడూరు, (రాజధాని వార్తలు):** గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల సం రక్షణలో తల్లులు తగు జాగ్రత్త వహించే విధంగా అవగాహన కల్పించాలని తిరుపతి పార్లమెంటు జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణ పరిధిలోని చెన్నూరు సెక్టార్ గిరిజన కాలనీలోని అంగ న్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పిల్లలు తల్లులకు అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రావణి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతనిస్తూ బాలికా సరక్షణకు అనేక పథకాలను రూపొంది స్తున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించడం, చిన్నారులకు నూతన విద్యా విధానం ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మెహబూబి మాట్లా డుతూ పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారానందిస్తూ సమాజంలో జరుగుతున్న ఆసాంఘిక దురాచారాలు, అఘాయి త్యాలకు నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలు పిల్లల సంరక్షణకు సరైన మార్గాలు సూచించే విధంగా తల్లులు అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శివ జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# తిరుపతి లడ్డు పై ఆరోపణలు రాజకీయ లబ్ది కోసమే...

## - చంద్రబాబు పరిపాలన తీరు మారాలి - వెంకటేశ్వర స్వామికి వైసీపీ కొబ్బరి కాయల మొక్కు





**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రాజకీయ ప్రయోజనాల కోసమే చంద్రబాబు నాయుడు తిరుపతి లడ్డు నేతిలో పశువుల కొవ్వు పదార్థాలు కలిసాయంటూ ఆధారాలు లేని అసత్య ప్రసారాలు చేశారని, స్వామివారి లడ్డూలో ఎలాంటి కొవ్వు పదార్థాలు కలవ లేదని ప్రస్తుతం నిరూపణ కావడంతో చంద్రబాబు రాజకీయ లబ్ధి కోసం దేవుని కూడా విడిచి పెట్టలేదని ప్రజలకు అర్థమైందని వైయస్ఆర్సీపీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ దవులూరి దొరబాబు ఎద్దేవా చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారి లడ్డు తయారీలో వాడే నేతిలో ఎలాంటి కొవ్వు పదార్థాలు కలవలేదని సుప్రీంకోర్టు స్పష్టత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెద్దాపురం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 116 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడంతో పాటు ఆలయం వద్ద నుండి ప్రత్యేక ర్యాలీని నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శనివారం పెద్దాపురం వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ర్యాలీని నిర్వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తిరుపతి లడ్డు తయారీలో పశువుల కొవ్వుతో కూడిన నీతిని ఉపయోగించారని చంద్రబాబు నాయుడు ఆరోపించగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. దానితో అప్పటి తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్గా ఉన్న వై వి సుబ్బారావు ఈ ఆరోపణలపై సుప్రీంకోర్టులో రిట్ దాఖలు చేసినట్టు చెప్పారు. ఎన్నో పరీక్షల అనంతరం లడ్డు తయారీలో ఎలాంటి కొవ్వు పదార్థాలు కలవలేదని సుప్రీంకోర్టు స్పష్టతనిచ్చిందన్నారు. దీనినిబట్టి చంద్రబాబు రాజకీయాల కోసం దేవునితో ఆటలాడుకున్నారని కేవలం రాజకీయ లబ్ధి కోసమే కోట్లాది మంది హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆరోపణలు చేశారన్నారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డిపై అసత్య ప్రచారాలు చేసిన చంద్రబాబు తీరును ప్రజలంతా గమనిస్తున్నా రని, ఇప్పటికైనా చంద్రబాబు పరిపాలన తీరును మార్చుకొని, డైవర్షన్ పాలిటిక్స్ను పక్కన పెట్టి రాష్ట్ర ప్రజలకు మంచి సేవలు అందించాలని దొరబాబు అన్నారు. తొలుత దొరబాబు నియోజక వర్గ నాయకులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మున్సిపల్ చైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, ఎంపీపీలు పెంకి వెంకటలక్ష్మి, బొబ్బరాడ సత్తిబాబు, జడ్పిటిసి గవరసాని సూరిబాబు, పెద్దాపురం, సామర్లకోట వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోజెస్లు, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ నాయకులు ఆవాల లక్ష్మీనారాయణ, నియోజకవర్గ నాయకులు వారంపూడి రంగ, బంగారు కృష్ణ, పాగా సురేష్ కుమార్, లింగం శివప్రసాద్, వైసిపి రాష్ట్ర కమిటీ జిల్లా కార్యదర్శి బందారు వీరబాబు, ఆర్గనైజషన్ కార్యదర్శి నరాలశెట్టి త్రినాధ్, జిల్లా అధికార ప్రతినిధి ఇనకొండ విష్ణుచక్రం, నిరథవోలు రాం బాబు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు ఇరుసమళ్ళ సాయి, సామర్ల కోట, పెద్దా పురం పార్టీ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, పాగా సురేష్ కుమార్, రంగనాథ్ శ్రీనివాస్, కనపర్తి సీమదొర, పల్లా గంగారావు, బర్రే గోవిందు, పరిమి శ్రీనివాస్, గోలి రామా రావు, సింగం త్రిమూర్తులు, బంగారు కృష్ణ, ఆకుల వీలబాబు, తలారి దొరబాబు, కొప్పిశెట్టి రాధాకృష్ణ, కుంచే బుచ్చిరాజు, వాలుతిమ్మాపురం రాజు, వాసంశెట్టి గంగ, విజ్జపు రాజశేఖర్, బొబ్బిలి హరిబాబు, విరదాసరి నాగేంద్ర, కరీం జానీ, దాకమూరి రమేష్, ఒబిలిశెట్టి పెదకాపు, సేపేనీ సురేష్, వారా సుధాకర్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు గుర్తింపు తేవాలి : తుమ్మల బాబు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ మంచి అలవాట్లు నేర్చుకుంటే చదివిన స్కూల్కి మంచి పేరు తీసుకు రావచ్చునని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షు లు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) తెలిపారు. శనివారం పెద్దాపురం పట్టణం పద్మనాభ కాలనీలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగిన పాఠశాల ఆరో వార్షికోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువులోనూ, క్రీడారంగంలో అధ్యయనం చేపట్టాలని, తద్వారా మీకు మీరు చదివిన పాఠశాలకు ఒక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నేటి సమాజంలో స్త్రీలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా చదువుకోవాలని తెలియజేశారు. అనంతరం చదువులో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, మున్సిపల్ చైర్మన్ మంగతాయారు, కౌన్సిలర్ ఓబిలిశెట్టి గున్ని, త్రిపారగిరి చంద్రముఖి, ధరణికోటా యోహాను, పృథ్వి, ఎంఈఓలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## - జిల్లా అర్బన్ సమాఖ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.కనకరాజు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రతి కుటుంబంలో ఒక మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని కాకినాడ జిల్లా అర్బన్ సమాఖ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ టి కనకరాజు పిలుపునిచ్చారు. సామర్లకోట పురపాలక సంఘం, మెప్మా విభాగంలో శనివారం కాకినాడ జిల్లా అర్బన్ సమాఖ్య సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కాకినాడ జిల్లా ప్రాజెక్టు డైరక్టరు, టి కనకరాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జిల్లా సమాఖ్య ఓబిలు, ఆర్పిలు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించినట్లు ప్రతి కుటుంబం నుండి ఒక మహిళా పారిశ్రామికవేత్తగా తయారు చేయాలని తెలిపారు. అలా చేయాలంటే మెప్మా ద్వారా ఇప్పించే బ్యాంకు ఋణాలు కొత్త వ్యాపారాలు పెట్టుకోవడానికి ఉపయోగించుకోవా లన్నారు. యస్ హెచ్ జియస్ యల్ యఫ్ల ఖాతా పుస్తకాలు పరిశీలించారు. ప్రతి సంవత్సరం పక్కాగా ఆడిటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లాలో ఉన్న అన్ని పట్టణ సమాఖ్యల ఓబిలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇంకా జిల్లా ఐబి పి రవి శంకర్, సియంయం సయ్యద్ హుస్సేన్, సిఓలు, ఆర్పిలు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan